| **Headline:** NSE's international exchange launched | |
|---|---|
| **Source:** Eenadu | **Date:** 6 June 2017 |




గిఫ్ట్ సిటీలోని ఎన్ఎస్ఈ అంతర్జాతీయ ఎక్స్ఛేంజీని ప్రారంభిస్తున్న గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపాణీ, సెబీ ఛైర్మన్ అజయ్ త్యాగీ తదితరులు

## ఎన్ఎస్ఈ అంతర్జాతీయ ఎక్స్ఛేంజీ

గాంధీనగర్: గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో అంతర్జాతీయ ఎక్స్ఛేంజీ ఎన్ఎస్ఈ ఐఎఫ్ఎస్సీని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ(ఎన్ఎస్ఈ) ఏర్పాటు చేసింది. అయిదు నెలల కిందట బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీ(బీఎస్ఈ) తొలి అంతర్జాతీయ ఎక్స్ఛేంజీని ఇక్కడే నెలకొల్పిన విషయం విదితమే. గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపాణీ, ఉపముఖ్యమంతి నితిన్ పటేల్, సెబీ ఛైర్మన్ అజయ్ త్యాగిల సమక్షంలో ఎన్ఎస్ఈ ఐఎఫ్ఎస్సీని ప్రారంభించారు. ఎన్ఎస్ఈ ఛైర్మన్ అశోక్ చావ్లా, గుజరాత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేఎన్ సింగ్, కాండ్లా ఎస్ఈ జెడ్ డెవలప్‌మెంట్ కమిషన్ ఉపేంద్ర వశిష్ఠ్ తదితరులు కూడా పాల్గొన్నారు. 'అంతర్జాతీయ మదుపర్ల కోసం నిఫ్టీ సూచీలపై డెరివేటివ్స్, భారత షేర్లు, కమొడిటీ, కరెన్సీ ఉత్పత్తులను దీని ద్వారా అందించనున్న'ట్లు ఎన్ఎస్ఈ ఛైర్మన్ అశోక్ చావ్లా పేర్కొన్నారు. ప్రాథమికంగా యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ, మారుతీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బీఐ, టాటా మోటార్స్, టీసీఎస్‌ల ఫ్యూచర్స్, ఆప్షన్లను అందుబాటులో ఉంచనున్నట్లు వివరించారు.